లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి

ఒంగోలు క్రైమ్‌బ్యూరో, న్యూస్‌టుడే: జులై 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో రాజీ పడదగిన క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం ప్రయత్నించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ ఏ.సత్యానంద్ తెలిపారు. స్థానిక జిల్లా న్యాయస్థానంలో గురువారం జిల్లాలోని పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరువర్గాల ఆమోదంతో న్యాయవ్యవస్థతో సమన్వయం చేసుకుని పోలీసుశాఖ కూడా కేసుల పరిష్కారానికి సహకరించాలన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి సీహెచ్‌వీ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులతో సమావేశమైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సత్యానంద్

12వ పీఆర్సీని నియమించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీని వెంటనే నియమించడం తోపాటు ఐఆర్ తక్షణమే ప్రకటించాలని ఏపీ ఐకాస అమరావతి జిల్లా ఛైర్మన్ పి.మధుసూదనరావు డిమాండు చేశారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని పలు కార్యాలయాల ఉద్యోగులతో గురువారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు; విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను పే స్లిప్పులో చూపించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్న దృష్ట్యా ఉద్యోగులందరూ ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. సంఘం నాయకులు జీత కోలు శ్రీనివాసరావు, పి.రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ వికాస అమరావతి జిల్లా ఛైర్మన్ మధుసూదనరావు

సాయికృష్ణ స్నేహితుల విచారణ

మార్కాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న విజయవాడ కృష్ణలంక పోలీసు స్టేషన్‌లో లాకప్ డెత్ అయిన గాదె సాయికృష్ణ స్నేహితులను మార్కాపురం జిల్లా, మార్కాపురం పట్టణంలో విజయవాడకు చెందిన టాస్క్‌ఫోర్స్ అధికారులు విచారించినట్లు సమాచారం. తెలిసిన వివరాల ప్రకారం గాదె సాయికృష్ణ కృష్ణలంక నుంచి మార్కాపురం పట్టణంలోని శ్రీనివాస టాకీస్ వెనుక భాగంలోని సిఫాని బజారులో అతని స్నేహితులు ఉంటున్న నివాసానికి మార్చి 15వ తేదీన వచ్చాడు. ఈ విషయాన్ని చరవాణి సిగ్నల్ ఆధారంగా గుర్తించిన విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మే 6వ తేదీన పట్టణానికి చేరుకుని విచారణ నిమిత్తం సాయికృష్ణను తీసుకు వెళ్లారు.

❖ దాదాపు 50 రోజులు ఇక్కడే..

సుమారు 50 రోజుల వరకు మార్కాపురంలోనే సాయికృష్ణ ఉన్నారని సమాచారం. మార్కాపురం నుంచి తీసుకుని వెళ్లిన తర్వాత నుంచి తన కుమారుడు కనిపించడం లేదని తల్లి విజయలక్ష్మి పోరాటం చేస్తున్నారు. తన కుమారుడిని అప్పగించాలని ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో విజయవాడకు చెందిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈనెల 17వ తేదీన సాయికృష్ణకు చెందిన నలుగురు స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిసింది. విచారణ పూర్తి అయిన తర్వాత వారిని వదిలిపెట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై మార్కాపురం పట్టణ పోలీసులను సంప్రదించగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని చెప్పారు.

రైతుకు ట్రాక్టర్ పంపిణీ చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్

సభకు భారీగా హాజరైన కూటమి శ్రేణులు

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

❖ విజయోత్సవ సభలో ఎంపీ, ఎమ్మెల్యేలు, నేతలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివి, రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో స్థానిక ఎన్‌జీవీఎస్ కల్యాణ మండపంలో గురువారం విజయోత్సవ సభ జరిగింది. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుంచి తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించడంతోపాటు వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 13,969 సంఘాల మహిళలకు రూ.210.30 కోట్లు, స్త్రీనిధి కింద రూ.2,514 మందికి రూ.22.58 కోట్ల మేర చెక్కులు అందజేశారు. తొలుత అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు, ఎమ్మెల్యేలు తిలకించారు.

పరిశ్రమల రాకతో ఉపాధి

కందుకూరు ప్రాంతానికి రామాయపట్నం పోర్టు, టీడీసీఎల్, ఇండోసోల్ పరిశ్రమలు రావడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. తద్వారా ఒంగోలు కూడా మరింత అభివృద్ధి చెందనుంది. మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. - మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంపీ

రెవెన్యూ సమస్యల పరిష్కారం

వైకాపా అధినేత జగన్ ఒక్క అవకాశం పేరిట అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల అమలుతోపాటు; ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తోంది. దీర్ఘకాలంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నాం. - దామచర్ల జనార్దన్, ఎమ్మెల్యే, ఒంగోలు

బలహీనవర్గాల అభ్యున్నతి

కూటమితోనే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.10 లక్షల కోట్లు అప్పులో ఉన్నా పేదలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమాన్ని కొనసాగిస్తోంది. డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ప్రచారం చేయడం కాదు, రుజువు చేయాలి. - ఎన్.బాలాజీ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్

కూటమిలో చీలికకు వైకాపా ప్రయత్నం

మూడు పార్టీల కూటమి పండగ విజయోత్సవ సభ. రెండేళ్ల క్రితం సైకోను తిరస్కరించిన రోజు. రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేస్తే..ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాను అనడం సిగ్గుచేటు. కూటమిలో చీలిక కోసం వైకాపా ప్రయత్నిస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖకు మంచి గుర్తింపు తీసుకొచ్చారు. - షేక్ రియాజ్, ఒడా ఛైర్మన్

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రాధాన్యం

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైల్వే జోన్, విశాఖ ఉక్కు తదితర రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పేదలకు పీఎం జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు, ముద్ర రుణాల మంజూరుతో చిరు వ్యాపారులకు లాభదాయకంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కారులా రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాయి. - శ్రీనివాసరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు

ప్రజలకు చేరువ అవుతున్నాం

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేర జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు చేరువవుతున్నాం. కరవు జిల్లాగా పేరున్న ప్రకాశంలో 2024కు ముందు భూగర్భ నీటి మట్టం 9 మీటర్ల లోతు ఉండగా.. ప్రస్తుతం చేపట్టిన నీటి సంరక్షణ పనుల ద్వారా 6 మీటర్లకు పెరిగింది. 'జలధార-జల హారతి' కింద 2,500 పనులు చేపట్టాం. - పి.రాజాబాబు, కలెక్టర్

నేరాల శాతం తగ్గించాం

కింది స్థాయిలో ఉండే హోంగార్డు, కానిస్టేబుల్ నుంచి అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారు. కష్టపడి ప్రజలకు సేవ చేయడం ద్వారా రెండేళ్లుగా నేరాల శాతాన్ని 28 శాతానికి తగ్గించాం. మహిళలకు భద్రత పెంచాం. చోరీలు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు బ్లాక్ స్పాట్లు గుర్తించి చర్యలు తీసుకున్నాం. -హర్షవర్ధన్‌రాజు, ఎస్పీ

భవనాశి రైతులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

భవనాశి చివరి ఆయకట్టుకు నీరందాలి

❖ మంత్రి గొట్టిపాటి

చీరాలపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే : భవనాశి చివరి ఆయకట్టు భూములకు నీరందేలా చూడాలని రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం ఉదయం చీరాలపాలెం సమీపంలోని భవనాశి తటాకం కట్ట వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. మూడు విభాగాలుగా రూ.16.50 లక్షల వ్యయంతో చేపట్టిన పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నీటిసంఘం అధ్యక్షుడు నర్రా సుబ్బారావు ఆధ్వర్యంలో జరుగుతున్న చిల్లచెట్ల తొలగింపు పనులు గమనించారు. చెరువు కట్ట బలోపేతం చేయాలన్నారు. నామ్ రహదారి విస్తరణలో ఎగువ కాలువకు నీరు వెళ్లే మార్గం వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, దిగువ కాలువ ఆధునికీకరణ పనులు గోపాలపురం నుంచి అద్దంకి కట్టకింద పాలెం వరకు చేపట్టాలని రైతులు మంత్రికి వినతిపత్రాలు ఇచ్చారు. తక్షణం అంచనాలు తయారు చేయించాలని నీటి సంఘాల నాయకులకు మంత్రి సూచించారు. కార్యక్రమంలో దొప్పలపూడి దుర్గాప్రసాద్, నర్రా రవీంద్రనాథ్, యర్రా రాఘవయ్య, భవనాశి జాలర్ల సంఘం అధ్యక్షుడు చలంచర్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రతిపాదనలు: అద్దంకి: పుణ్యక్షేత్రం శింగరకొండకు అనుసంధానంగా ఉన్న భవనాశి తటాకం అభివృద్ధికి పాలకమండలి, సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గురువారం శింగరకొండకు వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఈ మేరకు వినతిపత్రం అందించారు. పర్యాటకంగా అభివృద్ధి చేసినట్లయితే క్షేత్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు.

కవలలిద్దరికీ ఒకే మార్కులు

యుక్తా కల్యాణి, యామిని చంద్ర

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరానికి చెందిన కవల సోదరీమణులు పోలికల్లోనే కాదు చదువులోనూ సారూప్యత చూపారు. కవలలు యుక్తా కల్యాణి, యామిని చంద్ర మొదటి సంవత్సరం ఎంపీసీలో ఇంప్రూమెంట్ కోసం మళ్లీ పరీక్షలు రాశారు. మార్చిలో రాసిన పరీక్షల్లో ఇనకోట యుక్తా కల్యాణికి 464 మార్కులు రాగా. . గురువారం విడుదలైన ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో 465 మార్కులొచ్చాయి. యామిని చంద్రకు గతంలో 462 మార్కులు రాగా. . ఇప్పుడు 465 మార్కులొచ్చాయి. వీరి తండ్రి కోటేశ్వరరావు డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి సీసీగా పనిచేస్తున్నారు. తల్లి శాంతి గృహిణి. తమ పిల్లలిద్దరికీ ఒకే మార్కులు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు.

భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

ఈనాడు, అమరావతి : విడాకుల కేసు కోర్టులో నడుస్తుండగా....అత్తింటివారు వేధిస్తున్నారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బకు చెందిన సురేఖ అనే మహిళ వాపోయారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేశారు. వివిధ సమస్యలతో తరలివచ్చిన బాధితుల నుంచి గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అదనపు కట్నం తేవాలంటూ భర్త వేధిస్తున్నాడని ముండ్లమూరుకు చెందిన పద్మ ఫిర్యాదు చేశారు. మైనర్‌లైన తన కుమార్తెలకు మాదకద్రవ్యాలు అలవాటు చేసి కొందరు లైంగికంగా వేధిస్తున్నారని విజయవాడకు చెందిన ఆదిలక్ష్మి అనే మహిళ వాపోయారు.

ఓబీసీలో సాగర్ జలాల పరవళ్లు

❖ చెరువులకు చేరుతున్న నీరు

చీమకుర్తి ప్రాంతంలో ఓబీసీలో పారుతున్న నీరు

చీమకుర్తి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం దిగువ భాగంలో ఒంగోలు బ్రాంచి కాలువలో సాగరు జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. తాగునీటి అవసరాల కోసమని చెరువులను నింపేందుకు రామతీర్థం నుంచి 400 క్యూసెక్కులకు పైగా నీరు విడుదల చేస్తుండటంతో కాలువలో నీరు పరవళ్లు తొక్కుతూ ఒంగోలుకి తరలిపోతున్నాయి. గురువారం సాయంత్రానికి రామతీర్థం రిజర్వాయర్ నీటి మట్టం 81.40 మీటర్లుగా ఉంది. ఓబీసీ ద్వారా సుమారుగా 730 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. దిగువకు 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇందులో ఒంగోలులోని రెండో వేసవి నీటి నిల్వ చెరువుకు 100 క్యూసెక్కులు పెడుతున్నారు. కొప్పోలు మేజర్‌కు 35 క్యూసెక్కులు, ఈతముక్కుల మేజర్‌కాలువకు 90 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. త్రోవగుంట, మంగమూరు తదితర మేజర్ల కింద ఉన్న చెరువులకు ప్రస్తుతం నీటిని నింపుతున్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

చెన్నై: బ్రాయిలర్ పారం ధర - 138, రిటైల్ లైవ్ - 165, చికెన్ విత్ స్కిన్ - 256, చికెన్ స్కిన్‌లెస్- 289

హత్య కేసు కొట్టివేత

మార్కాపురం: సరైన సాక్ష్యాధారాలు రుజువు కానందున హత్య కేసును కొట్టి వేస్తూ గురువారం మార్కాపురం ఆరో అదనపు జిల్లా న్యాయమూర్తి వేల్పుల భవానీ తీర్పునిచ్చారు. కేసు పూర్వపరాల ప్రకారం వివరాలిలా..ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలం మారెళ్ల గ్రామానికి చెందిన చిరుమామిళ్ల వెంకటేశ్వర్లుకు ఇదే గ్రామానికి చెందిన చిరుమామిళ్ల ఈశ్వరయ్యకు భూ తగాదాలున్నాయి. ఈ నేపథ్యంలో 2017 నవంబర్ 19న ఆయా కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు ప్రత్యర్థుల దాడిలో మృతి చెందాడు. ఈ హత్యపై అతని భార్య రమాదేవి.. చిరుమామిళ్ల ఈశ్వరయ్య, హనుమంతరావు, పద్మావతి, కోటేశ్వరమ్మలు హత్యకు కారకులని అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి నుంచి హత్య కేసు మార్కాపురం కోర్టులో విచారణ జరుగుతోంది. గురువారం హత్య కేసు మార్కాపురం ఆరో అదనపు న్యాయమూర్తి వేల్పుల భవానీ ఎదుట విచారణకు వచ్చింది. సరైన సాక్ష్యాధారాలు రుజువు కానందున కేసును కొట్టి వేస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. నిందితుల తరుపున న్యాయవాది శ్రీరామిరెడ్డి వాదించారు.

స్కూటర్‌ను ఢీకొన్న కారు..

పెద్దదోర్నాల: రహదారి దాటుతున్న స్కూటర్‌ను కారు ఢీకొనడంతో బోదకుడికి గాయాలైన సంఘటన చిన్నగుడిపాడులోని జాతీయ రహదారిపై గురువారం జరిగింది. చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన పూర్ణ కంటి దానం స్కూటర్‌పై రోడ్డు దాటుతుండగా గుంటూరు నుంచి పెద్దదోర్నాల వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. దీంతో దానం కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యసిబ్బంది ప్రాథమిక చికిత్సలు అందించారు.

కాకినాడ జిల్లా వాసి మృతి

మద్దిపాడు: కాకినాడ జిల్లాకు చెందిన యడవల్లి వీరబాబు(50) మండల పరిధిలో మృతి చెందిన సంఘటనపై గురువారం మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు. . కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన వీరబాబు మిత్రులతో కలిసి ఈ నెల 10వ తేదీన తీర్థయాత్రలకు వెళ్లాడు. మదురై చూసి అక్కడి నుంచి కన్యాకుమారి వెళ్లేందుకు మిత్రులంతా రైలు ఎక్కగా వీరబాబు రైలు ఎక్కలేకపోయాడు. 16వ తేదీ రాత్రి కుమారుడికి ఫోన్ చేసి ఇంటికి వస్తున్నట్లు తెలిపాడు. 17వ తేదీ మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలో ఎన్‌హెచ్16 పక్కన వెంచర్‌లో మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు మృతుని వద్ద ఉన్న ఫోన్ ఆధారంగా మృతుని కుమారుడికి ఫొటోలు పంపారు. ఆ ఫొటోలో ఉన్న మృతదేహం తన తండ్రిదేనని గుర్తించి సంఘటన స్థలానికి చేరుకుని మద్దిపాడు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు. మృతుడి కుమారుడు యడవల్లి ధర్మరాజు ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగు పడి వ్యక్తి మృతి

పుల్లలచెరువు, న్యూస్‌టుడే. పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు.. చెన్నంపల్లి గ్రామానికి చెందిన **బైరెడ్డి సుబ్బారెడ్డి** (55) అనే వ్యక్తి పొలంలో వ్యవసాయ పనులు ముగించుకుని చెట్టు కింద ఉండగా పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

❖ గేదె ఢీకొని..

పుల్లలచెరువు, న్యూస్‌టుడే. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గేదె ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మర్రివేముల పంచాయతీలోని యర్రబాలెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. యర్రబాలెం గ్రామానికి చెందిన **రావూరి అశోక్** వారి మామ కర్మ కార్యక్రమం కోసం ద్విచక్ర వాహనంపై సరకులు తీసుకువస్తుండగా గేదె వచ్చి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి నలుగురు చిన్న పిల్లలు ఉండడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ద్విచక్ర వాహనంపై ఉన్న మరో వ్యక్తి బందెల మల్లికార్జునకు తీవ్ర గాయాలవడంతో హుటాహుటిన ఆసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబశివరావు తెలిపారు.

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

పొదిలి: పొదిలి నుంచి ఒంగోలు వెళ్తున్న కారు బోల్తా పడడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన గురువారం జరిగింది. పొదిలి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒంగోలు వెళ్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఇద్దరికి గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్సు సిబ్బంది సహకారంతో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉన్నాయి. పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell:97011 12824

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell:91770 04831

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వసనీయతే మరోపేరు

CO- SAM (ట్రస్టెడ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) డి.నం.9-35, కళ్లూరి బజ్, కట్టమంచి రోడ్డు, కరణం, పెదపాడు, తం.పా.గ్రా. ఆం.ప్ర.-520007. ఫోన్ నెం. : 6362844637 ఈ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన/హార్థిలో ఉన్న స్థిరాస్తులను నిర్వాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు సాధ్యనత తీసుకుని వారిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు నరదు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 17-07-2026 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17.07.2026, సాయంత్రం 4 గం॥ల లోపు

బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

1) ఋణగ్రహీత పేరు /బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ మలపర్తి మాధవరావు, తండ్రి: మలపర్తి వెంకటేశ్వర్లు (ఖాతా నెం. 282200AP00000960 & 282200ND00000022)

దిరునామా : నివాసం: డి.నెం.23-11-58, అప్పారు వారి వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, గొల్లపల్లి, చీరాల, ఈదర-523155, మరొక దిరునామా : నివాసం : ఇంటి నెం.23-11-65 (2), అప్పారు వారి వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, గొల్లపల్లి, చీరాల 52.

మరొక దిరునామా : నివాసం : దోర్ నెం 3-38, మెయిన్ రోడ్, రామాలయం దగ్గర, ఈదర గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 523265.

హామీదారు : శ్రీమతి మాధవి గిరిజ, భర్త : మలపర్తి మాధవరావు,

దిరునామా : నివాసం: డి.నెం.23-11-58, అప్పారు వారి వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, గొల్లపల్లి, చీరాల, ఈదర-523155. మరొక దిరునామా : నివాసం : ఇంటి నెం.23-11-65 (2), అప్పారు వారి వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, గొల్లపల్లి, చీరాల, ఈదర-523155.

మరొక దిరునామా : మెయిన్ రోడ్, రామాలయం దగ్గర, నివాసం : దోర్ నెం 3-38, ఈదర గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 523265.

బ్రాంచ్ ఆఫీస్ : ఈదర (28220)

డిమాండ్ నోటీసు తేది : 24-03-2025 స్వాధీనతా తేది : 18.08.2025

బకాయి మొత్తం : తేది.31-03-2026 నాటికి బకాయి రూ.11,79,837.20 పై. మరియు తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు. స్వాధీనతా స్వభావం : లాంఛనాత్మక

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు : తనఖా వేసిన / యజమాని పేరు (తనఖాదారుల ఆస్తి(లు)) : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.9503/2021 తేదీ: 23.10.2021 ప్రకారం శ్రీ మలపర్తి మాధవరావు తండ్రి : శ్రీ మలపర్తి వెంకటేశ్వర్లు గారి పేరున గల రిజిస్టర్డ్ ఎమ్‌ఓడి నెం.8691/2023, తేది.25-08-2023 ప్రకారం తనఖా చేయబడిన ఆస్తి. : ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మండలం, ఈదర, సర్వే నెం.276, డి.నెం.3-38 (ఆస్‌మెంట్ నెం.379) తో 72.888 చదరపు గజాలు లేదా 60.78 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు అర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం యావదాస్తి. హద్దులు : తూర్పు: జవ్వాజి సుబ్బారావు గారి ఇల్లు 41.00 చదరపు అడుగులు, పడమర : పద్దెంగుంట వెంకట చెంచు రామారావు గారి ఇల్లు 41.00 చదరపు అడుగులు, దక్షిణం: రోడ్డు 16.00 చదరపు అడుగులు, ఉత్తరం: మాగం గిరిజ ఆస్తి 16.00 చదరపు అడుగులు.

సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఋణభారముల వివరాలు : ఋణ భారములు ఏమి లేవు.

రిజర్వు ధర: రూ.11,80,000/- ధరావత్తు : రూ.1,18,000/-

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. 2) అస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. 3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్